క్లుప్తంగా

సభా స్థలి పరిశీలన



తిరుమలగిరిలో సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

తిరుమలగిరి : ఈ నెల 29న తిరుమలగిరిలో జరిగే సమర శంఖారావం బహిరంగ సభ స్థలాన్ని శనివారం తుంగతుర్తి శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. సభా వేదిక ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నాగారం సీఐ శివ శంకర్, ఎస్‌ఐలు ప్రసాద్, సైదులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

తిరుమలగిరి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చీమల కుమార్ కుటుంబానికి శనివారం యాదవ సంఘం నాయకులు రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పయ్యావుల వెంకన్న, కడెం మల్లయ్య, నగేష్ యాదవ్, పణికెర యాదగిరి, లింగయ్య, నాగన్న, రమేష్, ఎర్రయ్య, సాంబయ్య, ఉప్పలయ్య, యాదగిరి, కిరణ్, అయిలయ్య, శ్యామ్ పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని శనివారం గ్రామంలో ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొండగడుపుల అంజయ్య, ఉపాధ్యక్షుడిగా కొంగరి శాంతయ్య, ప్రధాన కార్యదర్శిగా ఒద్దిగళ్ల సత్తయ్య, సహాయ కార్యదర్శిగా మచ్చ శేఖర్, కోశాధికారిగా మాచర్ల నర్సయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఇటికాల చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షుడు గంగరాజు, నియోజకవర్గ నాయకుడు అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు.

భద్రయ్య మృతి తీరనిలోటు

అర్వపల్లి : సీనియర్ నాయకుడు భద్రయ్య మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరనిలోటని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని లోయపల్లి సర్పంచ్ గాదరి శాంతమ్మ భర్త, సీనియర్ నాయకుడు గాదరి భద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన గాదరి సరిత ఇటీవల మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకుడు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, బొడ్డు రామలింగయ్య, పందిరి యుగేందర్, వల్లపు గంగయ్య, ఎం. నర్సయ్య, జి. వెంకన్న, వీరస్వామి, మార్కెట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, లింగయ్య, జానయ్య, ప్రశాంత్, నాన్యతండా సర్పంచ్ మాణిక్యం, ఎంపీటీసీ గంట సుమలతయల్లయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిషోర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని సూర్యాతండాలో నిర్వహించిన బీఆర్‌ఎస్ బూత్ కన్వీనర్ల, వార్డు ఇన్‌చార్జ్‌ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ యాకునాయక్, మోహన్‌లాల్, ఉపసర్పంచ్ భద్రమ్మ, లావోజీ, రాందన్, హన్మంతు, రాందాస్, భిక్షం, యాదగిరి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడికి వినతి

అర్వపల్లి : 23ఏళ్లుగా రైతులకు సేవలందిస్తున్న గోపాలమిత్రలకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం అమలు చేయాలని రాష్ట్ర గోపాల మిత్రల సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో తమ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు తెలంగాణ రాష్ట్ర గోపాల మిత్రల సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శ్రీరాములు, రమేష్‌యాదవ్, చక్రపాణి, వీరేశం, రాజు, భిక్షపతి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అల్దాస్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశం అభివృద్ధి

మోతె : కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం మండలంలోని అన్నారిగూడెం, ఉర్లుగొండతో పాటు పలు గ్రామాల్లో గడప గడపకూ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సామ చిన వెంకటరెడ్డి, మాతృనాయక్, ఉర్లుగొండ సర్పంచ్ మామిడి అనితవెంకటేశ్వర్లు, కొర్ర రాములు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో శనివారం ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం ఆయా గ్రామాల్లోని కూడళ్లలో, చెరువుల వద్ద పాటలు పాడుతూ ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



విద్యానగర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జగదీష్ రెడ్డి



సద్దల చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సూర్యాపేటలోని సద్దల చెరువులో బతుకమ్మను వదులుతున్న మంత్రి జగదీష్ రెడ్డి



తిరుమలగిరిలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్..



తిరుమలగిరిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నూతనకల్‌లో బతుకమ్మతో తరలివెళ్తున్న ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి



నాగారం : పసునూరులో..



భానుపురి : పీఎన్‌ఆర్ టౌన్‌షిప్ వద్ద..



అర్వపల్లి : కుంచమర్తిలో బతుకమ్మలతో వెళ్తున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్



నూతనకల్‌లో..



తిరుమలగిరిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చివ్వెంల : ఐలాపురంలో బతుకమ్మలతో మహిళలు



అర్వపల్లిలో..



నాగారం : ఫణిగిరిలో..



తుంగతుర్తి : కొత్తగూడెంలో..



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..



ఆత్మకూర్ (ఎస్) : రామన్నగూడెంలో..



పెన్‌పహాడ్ : అనంతారంలో..



మద్దిరాల : కుక్కడంలో..



నాగారం : పస్తాలలో..



సూర్యాపేటలో..



తుంగతుర్తి : పెద్దబతుకమ్మతో..



సద్దల చెరువులో బతుకమ్మలను వదిలేందుకు వచ్చిన మహిళలు

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 16న వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సివిజన్ లేజర్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్‌కార్డులను తెచ్చుకోవాలని కోరారు.

ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి

తిరుమలగిరి : బండ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 38లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. శనివారం బండ్లపల్లిలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తుందని ఎదురు చూస్తే ఒక్కరికి కూడా అందలేదని అన్నారు. పేదలు నిరాశకు గురయ్యారని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో 100 మంది పేదలు నివాసం ఏర్పరచుకున్నారని, వారందరికీ వెంటనే ఇళ్ల స్థలాల పట్టాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోక సరిత, ఏపూరి పద్మ, ప్రభాకర్, మరియమ్మ, నరేష్, రాములు, రేణుక, శిరీష పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ



అన్నదానం చేస్తున్న నాయకులు

భానుపురి : అమావాస్య రోజున అన్న ప్రసాద వితరణ ఎంతో విశేషమైనదని పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బ్రహ్మదేవర సీతయ్య, సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బ్రహ్మండపల్లి మురళీధర్ తెలిపారు. శనివారం మహాలయ అమావాస్యను పురస్కరించుకుని పట్టణంలోని శంకర్ విలాస్ సెంటర్‌లో సుమన్ యువ సేన ఆధ్వర్యంలో ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మొరిశెట్టి శ్రీనివాస్, గోపారపు రాజు, బొల్లం సురేష్, గుండా వెంకన్న, గుడిపాటి రమేష్, యాట సతీష్, బీకే.రాజు, నూక వెంకటేశం గుప్త, ఈగ దయాకర్ గుప్తా, పబ్బా ప్రకాష్, పగిడిమర్రి కేశవులు, గందూరి కృపాకర్, బోనగిరి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిడమర్తి రవికి టికెట్ కేటాయించాలి

నూతనకల్ : తుంగతుర్తి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవికి టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాల్వాయి వెంకన్న కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్వాయి పరశురాములు, మాతంగి గోవర్ధన్, లింగయ్య, సిద్ధార్థ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

తిరుమలగిరి : ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను శనివారం తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వీపీ.డానియల్, అధ్యక్షుడు మందుల బాబురావు, చైర్మన్ చంద్రశేఖర్, ఎలక్షన్ కమిటీ చైర్మన్ స్వామిదాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సైమన్, ప్రధాన కార్యదర్శి రమేష్, సీమోన్, ఇజ్రాయిల్, ప్రభుదాస్, డేవిడ్, జయరాజ్, అశోక్, డానియల్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లను పరిశీలించిన ఎస్పీ



సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే



చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల మానిటర్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

సూర్యాపేట క్రైం : సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ యొక్క భౌగోళిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నేరాల నమోదును సమీక్షించారు.

జాతీయ రహదారిపై భద్రత పెంచాలి

చివ్వెంల : జాతీయ రహదారులపై భద్రత పెంచాలని సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం చివ్వెంల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించి, సీసీ కెమెరాల సంఖ్యను ఇంకా పెంచాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ రాజేష్, రూరల్ సీఐ అశోక్, ఎస్‌ఐ విష్ణుమూర్తి, మధు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

అర్వపల్లి : తిరుమలగిరిలో ఈ నెల 29న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. సభ విజయవంతానికై శనివారం రామన్నగూడెం, కుంచమర్తి, కొత్తగూడెం, వేల్పుచర్ల, అడివెంల, ఉయ్యాలవాడ గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సభకు బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, జిల్లా నాయకుడు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, బొడ్డు రామలింగయ్య, మండల గ్రంథాలయ అధ్యక్షుడు పందిరి యుగేందర్, మార్కెట్ డైరెక్టర్ అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, చిర్రబోయిన వెంకన్న, హమీద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు

అర్వపల్లి : ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు హెచ్చరించారు. తిమ్మాపురంలో మహిళా సంఘ భవన స్థలంలో కొందరు అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని గ్రామ మహిళలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో శనివారం గ్రామాన్ని సందర్శించి ప్రదేశాన్ని పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక పూర్తి స్థాయిలో విచారణ చేసి స్థలంలో మహిళా సంఘ భవనం నిర్మించే విషయమై పరిశీలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, కార్యదర్శి నవీన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మీల చంద్రకళ, మాజీ సర్పంచ్ కందుల అనితాదేవి, సీసీ నగేష్, వీఓఏ విజయ, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలి

తుంగతుర్తి : మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా అదనపు కలెక్టర్, తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. మొక్కలను రక్షించే వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో అటవీ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కు ప్రాముఖ్యతను తమ చుట్టుపక్కల వారికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ భీంసింగ్, డీటీ హరిశ్చంద్ర ప్రసాద్, ఏపీఎం నర్సయ్య, ఏపీఓ కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు, ఉపాధిహామీ సిబ్బంది, వీబీకేలు పాల్గొన్నారు.

అర్వపల్లి : మొక్కలకు నీరు పోసి రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ కోరారు. మొక్కలను రక్షించే వారోత్సవంలో భాగంగా శనివారం అర్వపల్లిలోని పల్లె ప్రకృతివనంలో మొక్కలకు నీళ్లు పోశారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీఓ సందీప్‌కుమార్, ఏపీఎం మల్లేష్, పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య, ఆర్‌ఐ కర్ణాకర్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని తిరుమలగిరి తహసీల్దార్ రమణారెడ్డి కోరారు. మొక్కలను రక్షించే వారోత్సవాల్లో భాగంగా శనివారం తొండ గ్రామంలో మొక్కలకు నీళ్లు పోశారు. అనంతరం గ్రామంలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, మండల ప్రత్యేక అధికారి ఎస్తర్న్, ఎంపీడీఓ ఉమేష్‌చారి, మండల పంచాయతీ అధికారి మారయ్య, పంచాయతీ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరిలో ర్యాలీ..

మొక్కలను కాపాడుకునే వారోత్సవాల్లో భాగంగా శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ మాట్లాడారు. నీళ్లు పోసి మొక్కను బతికించండి, ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఖదీర్, లక్ష్మణ్, యాదగిరి, పరశురామ్ పాల్గొన్నారు.

మొక్కలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

నూతనకల్ : నీరు పోసి మొక్కలను సంరక్షించడంతో పాటు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డీఆర్‌డీఏ పీడీ సుందరి కిరణ్‌కుమార్ అన్నారు. 14 నుంచి 20వరకు నిర్వహించే మొక్కలను రక్షించే వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు నీరుపోశారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్, ఏపీఓ శ్రీరాములు, సీసీలు ముత్తయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మండల ప్రత్యేక అధికారి రాంపతి అన్నారు. నీరు పోసి మొక్కను బతికించండి.. ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సింగారెడ్డిపాలెంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, ఈసీ ఏకస్వామి పాల్గొన్నారు.

నాగారం : ప్రతి ఒక్కరూ మొక్కలకు నీరు పోసి సంరక్షించాలని తహసీల్దార్ వి.బ్రహ్మయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో మొక్కల సంరక్షణ, ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొక్కలకు నీళ్లు పోసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ఓటు కలిగిన ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శోభారాణి, ఎంపీఓ ధార శ్రీనివాస్, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శులు కొమ్ము అరుణ్, శోభన్, భవాని పాల్గొన్నారు.



తుంగతుర్తిలో మొక్కలకు నీళ్లు పోస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి



తిరుమలగిరి : తొండ గ్రామంలో మొక్కలకు నీళ్లు పోస్తున్న తహసీల్దార్ రమణారెడ్డి



అర్వపల్లి పల్లెప్రకృతి వనంలో మొక్కలకు నీళ్లు పోస్తున్న డీఏఓ, తహసీల్దార్



నూతనకల్ : మొక్కలకు నీళ్లు పోస్తున్న డీఆర్‌డీఏ పీడీ సుందరి కిరణ్‌కుమార్



పెన్‌పహాడ్‌లో మొక్కలకు నీరు పోస్తున్న మండల ప్రత్యేక అధికారి రాంపతి



నాగారంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు